# అంతరాష్ట్ర నేరస్థులను అరెస్టు చేసిన

# బాపట్ల జిల్లా పోలీసులు

- డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ వ్యక్తి నుంచి రూ.74 లక్షలు బదిలీ
- నేరగాళ్లపై 18 రాష్ట్రాల్లో కేసులు
- రూ.12 కోట్లు మోసం మోసం చేసినట్లు గుర్తింపు
- వివరాలు వెల్లడిరచిన ఎస్పీ తుషార్‌డూడి







**బాపట్ల – నవభుమి :** డిజటల్ అరెస్టు మోసం చేస్తున్న కేటుగాళ్లను బాపట్ల పోలీసులు ఎట్టికేలకు అరెస్టు చేసిన చెక్ పెట్టారు. 18 రాష్ట్రాల్లో 43 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో కేసులు నమోద్కెయ్యాయి. బాపట్ల జిల్లా చుండూరు మండలంకు చెందిన ఓ వ్యక్తిని డిజిటల్ అరెస్ట్ అంటూ మోసం చేసిన ఘటనపై ఇరువురిని అరెస్ట్ చేసి కోర్టుకు పంపినట్లు ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రేపల్లె సబ్ డివిజన్ చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వేటపాలెం గ్రామానికి చెందిన గౌంధి విశ్రాంత ప్రొఫెసర్ లక్ష్మివరప్రసాద్ రావు అనే వ్యక్తిని సోషల్ మీడియా ద్వారా సిబిఐ ఆఫీసర్ అని చెప్పి అతనిపై మనీ లాండరింగ్ కేసు నమోదు అయిందని బెదిరించారు. కేసు నుండి బయట పడాలంటే డబ్బులు ఖర్చు అవుతాయని బెదిరించి మోసపూరితంగా పలు దఫాలుగా రూ.74 లక్షల నగదు వేయించుని మోసం చేశారని గత ఏడాది డిసెంబర్ 03వ తేదీన చుండూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసిన వెంటనే జిల్లా టెక్నికల్ బృందం బ్యాంకు వారితో చర్చించి రూ. 17, 90,680 నగదును బదిలీ కాకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. మిగతా నగదు 5 బ్యాంకు అకౌంట్‌లకు వాటి నుండి వేరువేరు అకౌంట్‌లకు నగదు బదిలీ జరిగిందన్నారు. ఆకాష్ కులహరి, శివప్రసాద్, రమేష్, షర్వాన్‌కుమార్‌లుగా గుర్తించి వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరు రాజస్తాన్, ముంబాయిలలో ఉన్నట్లు గుర్తించామన్నారు. కేసు చేదించిన విధానం వరుసగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ తరహ సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చుండూరు కేసును సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసు చేదనకు బాపట్ల ఐటి కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చుండూరు సిఐ నేతృత్వంలో ఒక బృందంను రాజస్తాన్ రాష్ట్రానికి, ఆర్.ఐ శ్రీకాంత్ నేతృత్వంలో మరొక బృందంను ముంబాయికి పంపించారు. రాజస్తాన్ వెళ్ళిన బృందం కేసులో మూడోవ నిందితుడు రమేష్‌ను పట్టుకుని అతని వద్ద రూ.2 లక్షలు ,షర్వాన్ కుమార్ ను పట్టుకుని అతని వద్ద రూ.5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురి బ్యాంక్ ఖాతాలను పరిశీలించగా దేశంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా, వెస్ట్ బెంగాల్, గుజరాత్, తెలంగాణ, రాజస్థాన్ మొత్తం 8 రాష్ట్రాలలోని 12 పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సైబర్ నేరాలకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. వీరి లో షర్వాన్‌కుమార్ మొత్తంగా 6 కేసులలో రూ.15 లక్షలు రమేష్ 7 కేసులలో రూ. 35 లక్షలు తమ ఎకౌంట్ లకు డబ్బులు వేయించుకున్నట్లు గుర్తించామన్నారు. వీరి ఇద్దరి వద్ద నుండి చుండూరు కేసుకు సంబంధించి రూ. 7 లక్షల నగదు బదిలీ జరగగా ఆ కేసుకు సంబంధించి 7 లక్షలను రికవరీ చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా రెండవ బృందం మహారాష్ట్రలో సైబర్ ముద్దాయిల కోసం గాలిస్తున్నారన్నారు. కేసును సవాలుగా తీసుకుని ఆలస్యం చేయకుండా ఐటీ కోర్ బృందం జిల్లా పోలీసుల నేతృత్వంలో ప్రత్యేక బృందాలతో ముద్దాయిల వద్ద నుండి రూ.7 లక్షలు రికవరీ చేసి నేరగాళ్ల అకౌంట్‌లో సుమారు రూ. 17,90,680 నగదును స్తంభింపచేసి ముద్దాయిల నుండి వివిధ బ్యాంకులకు చెందిన 24 ఏటిఎం కార్డులు, 11 చెక్‌బుక్‌లను, 4 మొబ్కెల్ ఫోన్‌లను సిజ్ చేశామని తెలిపారు. వీరిపై దేశంలో 8 రాష్ట్రలలో 12 పోలీస్ స్టేషన్‌లలో 13 సైబర్ ఫిర్యాదులు నమోద్కెయ్యాయని రూ. 50 లక్షలు మోసానికి పాల్పడినట్లు గుర్తించినట్లు తెలిపారు. చుండూరు కేసులో డబ్బులు బదిలీ అయిన నిందితుల 5 ఖాతాలను విచారణలో భాగంగా ఎన్‌సీఆర్‌బి పోర్టల్‌లో పరిశీలించినప్పుడు వీరిపైన 18 రాష్ట్రాల్లోని, 39 జిల్లాల్లోని, 43 పోలీస్ స్టేషన్‌లలో సుమారు రూ.10 కోట్ల రూపాయలను మోసం చేసినట్లు కేసులు గుర్తించామన్నారు. నిందితుల 5 ఖాతాలలో సుమారు రూ.12.30 కోట్ల నగదు బదిలీలు జరిగినట్లు గుర్తించామని దర్యాప్తు కొనసాగుతుందని, మిగతా ముద్దాయిలను కూడా త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.డిజిటల్ అరెస్ట్‌లు ఉండవు...నమ్మొద్దు.డిజిటల్ అరెస్ట్ అనేది లేదని, భయబ్రాంతులకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరస్తులు రక రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఇటువంటి మోసాలను అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలు గమనించాలని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930కు కాల్ చేస్తే సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక బృందం ఎల్లప్పుడు సిద్దంగా ఉంటారని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.అభినందించిన ఎస్పీ క్లిష్టమైన కేసును చాలెంజ్‌గా తీసుకుని అంతరాష్ట్ర నేరగాళ్లను అరెస్టు చేసిన పోలీస్ అధికారులను సిబ్బందిని ఎస్పీ తుషార్‌డూడి అభినందించారు. చుండూరు సీఐ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఎస్సై నయబ్‌రసూల్ ఆర్‌ఐ టి.శ్రీకాంత్, ఐటీకోర్ కానిస్టుబుల్ డి.తబిత, చుండూరు కానిస్టేబుల్ సుధీర్‌బాబులను ఎస్పీ అభినందించి ప్రశంసప్రతాలు నగదు బహుమతి అందజేశారు.




నవభూమి
జిల్లా అనుబంధం
03 జనవరి,2025 శుక్రవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in


## రైల్వే శాఖ అధికారులుకు

# అప్పగించాలి

- కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌కు సేకరించిన భూములను
- కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం. జనవరి 2.( నవభూమి ప్రతినిధి)** కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ఆలైన్మెంట్ ప్రతిపాదనల ప్రకారం ఇప్పటి వరకు సేకరించిన భూములను స్వాధీన పరుచుకుని రైల్వే శాఖకు అప్పగించాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. గురువారం రెవెన్యూ అధికారులతో రైల్వే లైన్ అలైన్మెంట్ భూముల సేకరణ స్వా ధీనం, అవార్డులు పాసు, భూ నష్టపరిహారాలు చెల్లింపు, ఇత్యాది పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు సేకరించిన భూములను వెంటనే స్వాధీన పరుచుకుని రైల్వే శాఖ అధికారులకు అప్పగించాలని ఆదే శించారు. పెండింగ్ సమస్యలను అధిగ మించే ప్రయత్నం తో పాటుగా త్వరితగతిన భూముల సేకరణకు చర్యలు వేగవంతం చేయాలని ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా భూసేకరణ ప్రక్రియను మరింత సమ ర్థవంతంగా పూర్తి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషా%శీ%తి, ఇన్చార్జి డిఆర్‌ఓ కే మాధవి, రెవెన్యూ డివిజనల్ అధికారులు డి అఖిల. పి శ్రీ ఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ సిహెచ్‌ఎన్వి కృష్ణారెడ్డి, అయినవిల్లి తహసిల్దార్ నాగలక్ష్మి డిటి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## దర్శి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మిని

# కలిసిన డాక్టర్ సాయి తేజ

**దర్శి, జనవరి 2 (నవభూమి)** దర్శి లోని టిడిపి కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి సమన్వయకర్త గొట్టిపాటి లక్ష్మి పాల్గొని కేకును కట్ చేశారు. అనంతరం కొరిశపాడు మండలానికి చెందిన డాక్టర్ కట్టా సాయి తేజ ఆయన తండ్రి పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మణ్ నారాయణ లు గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత సాగర్ లను కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కొద్దిగా సేపు ముచ్చటించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ సాయి తేజ ను గొట్టిపాటి లక్ష్మీ అభినందించారు. అదే స్ఫూర్తితో ముందుకు పోవాలని తెలిపారు.



# దెందులూరు నియోజకవర్గ జనసేన కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





**దెందులూరు జనవరి 2 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని ప్రజలందరూ కుల మత వర్గ పార్టీలకతీతంగా సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండాలని నూతన సంవత్సరం అందరి జీవితాలలో మంచి జరగాలని కోరుకుంటున్నానని జనసేన టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలందరికీ అన్ని సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అందిస్తూ మరింత మంచి చేయాలని చేస్తుందనే నమ్మకం ఉందని దెందులూరు నియోజకవర్గం జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు. మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి తెలిపారు.జనవరి 1వ తారీఖు నూతన సంవత్సరం సందర్భంగా,దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు . దెందులూరు లో నియోజకవర్గ వీర మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి ఆధ్వర్యంలో,ఏలూరు అశోక్ నగర్ లోని దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద జనసేన శ్రేణుల మధ్య నూతన సంవత్సర 20 25 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. దెందులూరు నియోజకవర్గ ప్రజలు,జనసేన నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు,అభిమానులు,శ్రేయోభిలాషులు జనసేన పార్టీ కార్యాలయంలో లిదెందులూరు నియోజకవర్గం జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నూతన సంవత్సరం అందరికీ ఆశీర్వాదకరంగా ఉండాలి

## గౌరీపట్నం పుణ్యక్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాన్ విక్టర్

## ఆధ్యాత్మిక జీవితమే మనిషి ఉన్నతికి అభివృద్ధికి మూలం



**దెందులూరు జనవరి 2 నవభూమి** ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి దేవుని దీవెనలు లభించాలని ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతన కలిగి దేవుని యందు భయభక్తులు కలిగి మంచి మార్గంలో జీవనం కొనసాగించాలని గౌరీపట్నం పుణ్యక్షేత్రం డైరెక్టర్ రెవ ఫాదర్ జాన్ విక్టర్ అన్నారు. .ఆలయ కాంట్రాక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయంలో సేవలు అందిస్తున్న డైరెక్టర్ ఫాదర్ సహాయ గురువులు సిస్టర్ లకు సిబ్బందికి దుస్తులు స్వీట్లు పండ్లు అందజేశారు. అనంతరం గౌరీపట్నం పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన అభివృద్ధికి భక్తులకు విశిష్ట సేవలు సౌకర్యాలు అందించడంలో కృషి చేస్తున్న డైరెక్టర్ ఫాదర్ జాన్ విక్టర్ ఫాదర్లు ఏసు గిరీష్ లను కాంట్రాక్టర్ నాగేశ్వరరావు గజమాల పూలమాలలు శాలువా జ్ఞాపిక బొక్కేలతో ఘనంగా సత్కరించారు. తొలుత డైరెక్టర్ ఫాదర్ జాన్ విక్టర్ అందరి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



## రెల్లలపాలెం గిరిజన గ్రామానికి రోడ్డు

# సదుపాయం కల్పించండి: సిపిఎం







**మాడుగుల జనవరి 2 నవభూమి** చీడికాడ మండలంలో కోనాం పంచాయితీలో రెల్లల పాలెం గిరిజన గ్రామానికి వాలాబు నుండి రెల్లల పాలెం వరకు రోడ్డు సదుపాయం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు అని ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట నరసింహ మూర్తి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడికాడ మండలంలో కోనాం పంచాయతీలో గిరిజన గ్రామమైన రెల్లల పాలెం గిరిజన గ్రామానికి దేవరాపల్లి మండలం వాలాబు నుండి చీడికాడ మండలం కోణం పంచాయితీ రెల్లల పాలెం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కూటమి ప్రభుత్వంపై గిరిజనులు గిరిజన కుటుంబాలు నమ్మకము పెట్టుకుని ఓట్లు వేశారని అన్నారు.కొణాం సంత కి రావడానికి సుమారు పది కిలోమీటర్లు కాలి నడకన నడిచి నిత్యవసర వస్తువులు కొనుక్కుని భుజాలపై , తలపై మోసుకుని కాలి నడకన వెళ్ళవలసి వస్తుందని , ముసలివారు గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.ప్రభుత్వాలు మారినా మా గ్రామానికి మార్పు రాలేదని అభివృద్ధిలో ఆమడ దూరంలో గ్రామం ఉందని అన్నారు. మరిన్ని తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు. జిల్లా కలెక్టర్ ఎంపీడీవో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే రెల్లల పాలెం గిరిజన గ్రామానికి వాలాబు నుండి రోడ్డు సదుపాయం కల్పించాలని నరసింహమూర్తి కోరారు.ఈ కార్యక్రమంలో కోట గంగరాజు , కోట దేముడు , సోమల సూర్య నారయణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి

# చైర్మన్‌లకు శిక్షణ కార్యక్రమం





**పుల్లలచెరువు, నవభూమి,** మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ మరియు ప్రధాన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి ఎం. జె ఇందిరా ప్రసాద్ అధ్యక్షతన గురువారం రోజు పుల్లలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగినది. ఈ కార్యక్రమం గురించి ఎంఈఓ ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీ పాఠశాల పట్ల సహృదయంతో సహకరించి పాఠశాల అభివృద్ధిని పెంపొందించడమే మీ బాధ్యత, పాఠశాల అభివృద్ధి పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలిసి ఒక ప్రణాళికతో ముందుకు సాగుతే పాఠశాల అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు.జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు వై శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్య కమిటీలు ఎల్లవేళలా విద్యార్థుల అభివృద్ధికి పాటు పడాలని అది బడిలో మీ పిల్లల భవిష్యత్తును మీరు దృష్టిలో పెట్టుకొని సహకరించాలని తెలియజేశారు.విద్యా కమిటీ చైర్మన్ కె కృష్ణయ్య మాట్లాడుతూ ఒక్క పుల్లలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇంకా కనీసం ఈ పాఠశాలకు 10 మంది ఉపాధ్యాయులు అవసరమని మండలం మొత్తం మీద 70 మంది ఉపాధ్యాయులు ఉండాల్సింది 27 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రభుత్వం వారు కలుగజేసుకొని ఉపాధ్యాయులు నియమిస్తే ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విద్య అందుతుందని, అలాగే చైర్మన్ లకు ప్రధానోపాధ్యాయులు సహకరించి మండలంలోని పాఠశాలలను జిల్లాలోని నెంబర్ వన్ గా తీర్చిదిద్దే విధంగా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఇందిరా ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు ఆర్ మోహన్ బాబు, వి కోటేశ్వరరావు, ఎన్ రమణ, చైర్మన్లు కే కృష్ణయ్య, ఓ వెంకట్ నరసయ్య మరియు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు



## చోదిమెళ్ల సాయిబాబా గుడిలో బాబాకు ప్రత్యేక పూజలు







**దెందులూరు జనవరి 2 నవభూమి** నూతన సంవత్సరం తో పాటు గురువారం కావడంతో జిల్లాలోని పలు సాయిబాబా ఆలయాల వద్ద భక్తులు సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బావకు పూజలు చేసి స్వామివారి దర్శించుకుని భజనలు చేశారు. చోదిమెల్ల గ్రామానికి చెందిన సీనియర్ ప్రభుత్వ విద్యుత్ లైన్మెన్ బాబు స్వర్ణ దంపతులు బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు పలు గ్రామాల్లో సాయిబాబాను మహిళా భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు

## జనసేన పార్టీ సమన్వయ కమిటీ నాయకులు పెద్ధిశెట్టి రాఘవులు ( నాని) జన్మదిన వేడుకలు

**దెందులూరు.జనవరి 2 నవభూమి** దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు. గాలాయగూడెం గ్రామపంచాయతీ జనసేన పార్టీ తరపున గెలిచిన పంచాయతీ వార్డు మెంబర్. మరియు దెందులూరు మండల జనసేన పార్టీ సమన్వయ కమిటీ నాయకులు పెద్ది శెట్టి రాఘవులు నాని జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని గాలాయగూడెం గ్రామంతో పాటు పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవం గా నిర్వహించారు



### అనంత మిత్ర: మున్సిపాలిటీ సమస్యల ఫోన్ ఇన్

# కార్యక్రమానికి విశేష స్పందన

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం బ్యూరో జనవరి 2 : నవభూమి** అనంతపురం రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు ఆకాశవాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని మున్సిపాలిటీ సమస్యలు అంశంపైమున్సిపాలిటీ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ప్రజలకు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాప్తాడు మండలం బొమ్మేపర్తి పంచాయతీకి చెందిన ఇస్సాంరెడ్డి మాట్లాడుతూ ముగ్గురికి కలిపి ఒక ట్రాన్స్ఫర్ త్రీఫేస్ కరెంటు సౌకర్యం కొరకు అనుమతులు లభించినా ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదని, అలాగే వీధి దీపాలు పంచాయతీలో రాత్రి పగలు వెలుగుతూనే ఉంటాయని, దీనిపైన కూడా దృష్టి పెట్టి విద్యుత్తు దుర్వినియోగం కాకుండా చూడాలని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ గతంలో కూడా అనంత మిత్ర ప్రోగ్రాం ద్వారా రైతులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఈ విషయమై మీరు ఫోన్ ద్వారా అడిగారు కాబట్టి మీకు ప్రాధాన్యత నిస్తూ మీ ప్రాంతంలో మొదటిగా వేసేందుకు కృషి చేస్తామన్నారు. వీధి దీపాలకు సంబంధించి పంచాయతీ సెక్రెటరీ ద్వారా విషయం తెలుసుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం చంద్రశేఖర్, అనంతపురం నగరం లోని రామచంద్ర నగర్ చత్రపతి శివాజీ నగర్ లోని మున్సిపల్ స్కూల్ నందు నా కుమార్తె ఒకటవ తరగతి చదువుతున్నదని, ఈ స్కూలుకు చెందిన ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని, దాదాపుగా మూడు నెలలుగా గమనిస్తున్నామని, ఈ సమస్యను డీఈవో దృష్టికి కూడా తీసుకోని వెళ్ళడం జరిగిందని పురోగతిని తెలిపారు. జిల్లా కలెక్టర్ అందరూ ఉపాధ్యాయులు అలాగే ఉన్నారా లేక ఒక్కరే అలా ఉన్నారా అని అడిగారు. ఒక్కొక్క రోజు ఒక్క ఉపాధ్యాయులు మాత్రమే హాజరవుతున్నారని వారు తెలియజేశారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ ను సంబంధిత స్కూలుకు వెళ్లి తనిఖీ చేసిన నివేదికలను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పించాలని, అలాగే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిశీలిస్తామని, సిలబస్ కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.లలిత నగర్ కు చెందిన శారదా మాట్లాడుతూ బళ్ళారి బైపాస్ నుండి బళ్లారి బైపాస్ నుండి టవర్ క్లాక్ వరకు ఏర్పాటు చేసిన ప్లే ఓవర్ వద్ద పరిశుభ్రత లేదని, అలాగే లలితా నగర్ లో దాదాపు 200 ఇల్లు ఉన్నాయని మాకు రోడ్డు, త్రాగునీటి సౌకర్యము కల్పించలేదని, వీధి దీపాలు, డ్రైనేజీ కూడా సక్రమంగా లేవని, అలాగే నేషనల్ హైవే నందు విద్యుత్ దీపాలు లేవన్నారు. దీనికి సమాధానంగా నేషనల్ హైవే కి సంబంధించి ఇప్పటికే వాళ్లకు సూచనలు ఇవ్వడం జరిగిందని, వారం వ్యవధిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనికి సంబంధించి పర్యవేక్షణ కూడా చేయడం జరుగుతుందన్నారు. మిగతా సమస్యలకు సంబంధించి లలితా నగర్ కు మున్సిపల్ అధికారులు పర్యటించడం జరుగుతుందని, వారు మీకు కూడా ఫోన్ చేయడం జరుగుతుందని, మీరు దగ్గరుండి సమస్యలను తెలియజేస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.అనంతపురం నగరంకు చెందిన నరసింహారెడ్డి నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలలో సులభ కాంప్లెక్స్ సేవలను సక్రమంగా ఏర్పాటు చేసే విధంగా చూడాలని, అలాగే ఇంకా కొత్తగా కొన్ని ఏర్పాట్లు చేయాలని, పల్లెల నుండి ఇతర దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ కార్యాలయం వద్ద, సూర్య నగర్, అన్నమయ్య సర్కిల్ ప్రాంతాలలో వాటిని ఏర్పాటు చేసే విధంగా కలెక్టర్ ని కోరారు. ఈ సందర్భంగా సులబ్ కాంప్లెక్స్ సేవలను సక్రమంగా నిర్వర్తించుటకు, కొత్తవి ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా 18 మంది కాలర్లు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేయగా, ఈ విషయమై ప్రజలకు, అధికారులకు, తగు సూచనలు జిల్లా కలెక్టర్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్, అనంతపురం మున్సిపల్ కమిషనర్ ఇంచార్జ్ రామలింగేశ్వర్, డైరెక్టర్ ఆకాశవాణి అనంతపురం నాగేశ్వరరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ
- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తో కలిసి కేక్ కట్ చేసిన జిల్లా కలెక్టర్..

**అనంతపురం జనవరి 02 నవభూమి** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, ఆనంద్, కలెక్టర్ కార్యాలయం ఏఓ అలెగ్జాండర్, తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ లతో కలసి జిల్లా కలెక్టర్ దంపతులు నూతన సంవత్సర కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి,జడ్పి సిఈఓ ఆర్. రామచంద్ర రెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, డిసిఓ అరుణకుమారి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డీఈవో ప్రసాద్ బాబు, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారిని కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలపు సెక్షన్ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొని జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.






## పోతునూరులో భూ సమస్యలపై రెవెన్యూ గ్రామ సభ





**దెందులూరు జనవరి 2 నవభూమి** భూమికి సంబంధించిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరక్కుండా అధికారులే గ్రామాల్లోకి రైతులు ఇళ్లకు వచ్చి రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు దెందులూరు తహసిల్దార్ బత్తుల సుమతి తెలిపారు. గురువారం మండలంలోని పోతునూరు గ్రామంలో గ్రామ సచివాలయం కార్యాలయం వద్ద రెవిన్యూ సదస్సును దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పోతునూరు గ్రామ పార్టీ కార్యదర్శి నున్న లక్ష్మణ్. సాగునుడి వినియోగదారుల సంఘం అధ్యక్షులు చలసాని రాంబాబు. బాయి రాంప్రసాద్ తదితరులు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సదస్సు లో గ్రామ సర్పంచ్ బోదుల స్వరూప్ నానితో పాటు గ్రామ రెవెన్యూ అధికారి రామచంద్రరావు.రైతులు ఉన్నారు

## నిజాం మొబైల్స్‌లో ఘనంగా లక్కీడ్రా సంబరాలు




**తిరుపతి, జనవరి2(నవభూమి):**నిజాం మొబైల్స్ ఆర్ సి.రోడ్ తిరుపతి బ్రాంచ్ నందు నూతనంగా ప్రారంభమైన మా సర్వీస్ సెంటర్ లో జనవరి 1 2025 న లక్కీ డ్రా నందు గెలుపొందిన విజేతల కు బహుమతులు అందజేశారు.మొదటి విజేత నూర్ మొహమ్మద్ సైకిల్ గెలుపొందారు.రెండో బహుమతి ఇద్దరికీ కాలేజ్ బ్యాగులు మహబూబ్ బాషా, ఇలియాస్ మూడవ బహుమతి ముగ్గురికి కంపెనీ వాటర్ బాటిల్స్ ఆకర్షణీయమైన గిఫ్ట్ ముందుగా పిజ్జా రెండు నిరాహా తండ్రి మూడు రేష్మ లక్కీ టిప్పులో ఈ ఆరు మందికి గిఫ్ట్ అయితే రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాపు యజమని సయ్యద్ నిజాముద్దీన్ లక్కి గిఫ్ట్ ఎత్తి విజేతలకు బహుమానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో షాపు సిబ్బంది షేక్ అబ్దుల్ రెహమాన్ షేక్, సమీర్,మిత్రులు కమల్ భాష, షేరు హబీబ్, భాషా అజారుద్దీన్, నసీరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.




### వక్ఫ్ బోర్డ్ అధికారి షఫీవుల్ల భౌతిక కాయానికి

# అబ్దుల్ అజీజ్ నివాళి

- వారి కుటుంబం కోరుకుంటే వారికి వక్ఫ్ బోర్డ్ లో ఉద్యోగం ఇస్తాం
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు,ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్
- కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా అందజేసిన షేక్ అబ్దుల్ అజీజ్





**నెల్లూరు,జనవరి 2,(నవభూమి)::** విధినిర్వహణ లో మరణించిన షేక్ మొహమ్మద్ షఫీవుల్ల భౌతిక కాయాన్ని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ నేత అమీర్ బాబుతో కలిసి కడపలోని రవీంద్ర నగర్ నందు గల వారి నివాసంలో సందర్శించి.. నివాళి అర్పించారు.అనంతరం వక్ఫ్ బోర్డ్ తరఫున లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియాను కుటుంబసభ్యులకు అందచేశారు.వారి కుటుంబ సభ్యులు కోరుకుంటే వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని భరోసా కల్పించారు.ఎప్పుడు ఎటువంటి సమస్య ఎదురైన తమకు ఫోన్ చేయాలని సూచించారుఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ షఫీవుల్ల వక్ఫ్ బోర్డ్ లో సుదీర్ఘకాలం సేవలు అందించారని,విధి నిర్వహణ లో ఆయనకు గుండెపోటు వచ్చిందని,హాస్పిటల్ కు వెళ్ళే దారిలో మరణించారని,ఆయన మరణంతో నేడు జరగాల్సిన బోర్డ్ మీటింగ్ వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.బోర్డ్ తరఫున లక్ష రూపాయలను వారి కుటుంబసభ్యులకు అందించామని,వారి కుటుంబ సభ్యులు కోరుకుంటే వారికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మెంబర్ దావూద్ బాషా బాఖావి,వక్ఫ్ బోర్డ్ సీఈఓ అబ్దుల్ ఖాదిర్,కడప జిల్లా ఇన్స్పెక్టర్ ఆడిటర్ గౌస్, జాఫర్ షరీఫ్, రియాజ్,అన్వర్,మైజుల్లా హుస్సేనీ,సమీర్, తదితరులు పాల్గొన్నారు.

### చాలా ఏళ్లుగా అధ్వాన్నంగా ఉన్న

# రోడ్లకు ఇప్పుడే మోక్షం వచ్చింది

- సీఎం చంద్రబాబు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు
- రోడ్డు పనులు పరిశీలనలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పనులు నాణ్యతగా ఉండాలని ఆదేశించిన ఎమ్మెల్యే సునీత
- వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి తోటను పరిశీలించిన సునీత

**అనంతపురం జనవరి 02 నవభూమి** చాలా ఏళ్లు అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే మోక్షం వచ్చిందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ పరిధిలోని ఎగువపల్లి (కొత్తగేరి) గ్రామంలో బస్టాండ్ సెంటర్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు 30లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును ఆమె పరిశీలించారు. చాలా ఏళ్లుగా ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో పట్టించుకోలేదు. ఎమ్మెల్యే సునీత అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డుకు మోక్షం వచ్చింది. 1కిలోమీటర్ మేర రోడ్డును వేయించారు. ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తయ్యాయి. రోడ్డు నాణ్యతను ఆమె పరిశీలించారు. అలాగే రామగిరి మండలం నసనకోట పంచాయతీ వెంకటాపురంలో 60లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతలో రాజీ పడవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మరోవైపు కనగానపల్లి మండలం నరసంపల్లి వ్యవసాయక్షేత్రంలో ఆమె చీనీ, కొబ్బరి పంటలను పరిశీలించారు. దిగుబడి భారీగా రావడంతో ఎమ్మెల్యే సునీత హర్షం వ్యక్తం చేశారు....





## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి

### వెంకటలక్ష్మి భాజపా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ







**దెందులూరు జనవరి 2 నవభూమి** దెందులూరు నియోజకవర్గం,లోని పినకడిమి గ్రామ జనసేన పార్టీ నాయకులు తోట హరికృష్ణ నూతన వ్యాపారం "శ్రీ హరి మినరల్ వాటర్ ప్లాంట్" ను జనసేన భాజపా నాయకులు ప్రారంభోత్సవం చేశారు .జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,దెందులూరు నియోజకవర్గ పార్టీ సమన్వయ నాయకురాలు డా.ఘంటసాల వెంకటలక్ష్మి. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ ,జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ మోరు వెంకటనాగరాజులతో కలిసి మినరల్ వాటర్ ప్లాంట్ ను నాయకులతో కలిసి జనసేన నాయకురాలు వెంకటలక్ష్మి గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు మేడిచర్ల కృష్ణ, జనసేన పార్టీ దెందులూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి తాతపూడి చందు,పెదవేగి మండల జనసేన నాయకులు జిజ్జువరపు సురేష్,మొరవనేని వంశీ,దెందులూరు మండల జనసేన నాయకులు చదరం విధ్యాసాయి,పినకడిమి జనసేన నాయకులు బిల్లా నాగరాజు నాయుడు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ బాబుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

### తెలిపిన జనసేన నాయకులు రోక్కం శివకేశవ గౌడ్

**దెందులూరు.జనవరి 2 నవభూమి** చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యు లు సొంగ రోషన్ బాబుకు భాదరాల గ్రామానికి చెందిన జనసేన నాయకు డు. గౌడ సంఘం జిల్లా నాయకులు.ఏలూరు యూనివర్సల్ యాడ్స్ మరియు ప్లేక్స్ ప్రింటింగ్ షాప్ నిర్వాహకులు రోక్కం శివకేశవ గౌడ్ ఎమ్మెల్యే సోంగా రోషన్ బాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .



### పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే

# చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల - నవభుమి :** పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో వికలాంగుల పెన్షన్లు పంపిణీపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో వికలాంగుల పెన్షన్లపై జరిగిన సర్వేపై ఆరా తీశారు.జిల్లాలో ప్రతినెలా పింఛన్ల క్రింద రూ.95 కోట్లు ఖర్చవుతుందన్నారు.పూనూరు గ్రామంలో జరిగిన సర్వే మాదిరిగా జిల్లా మొత్తం సర్వే జరిపితే సుమారు 18 శాతం పింఛన్లు తగ్గుతాయన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై ఆరా తీశారు.పింఛన్ల పంపిణీపై ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా రాష్ట్ర మొత్తం మీద సమీక్ష నిర్వహించారన్నారు.జిల్లాలో పింఛన్ల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని 13 శాతం మంది తెలిపారన్నారు.9 శాతం మంది ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వడం లేదని,11శాతం మంది పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన బాగోలేదని తెలిపారన్నారు.మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులు వారి మండలాలలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా కో-ఆర్డినేటర్,ఆసుపత్రిల సేవా అధికారి శేష కుమార్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణఉత్సవాలను

# ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



**అమలాపురం, జనవరి 2:( నవభూమి ప్రతినిధి )** అంతర్వేది శ్రీ లక్ష్మీనరసిం హస్వామి కళ్యాణ రథో త్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం అంతర్వేది శ్రీలక్ష్మీనరసిం హస్వామి వారి కల్యాణం షెడ్డులో ఏర్పాటుచేసిన ఉత్సవాల సమీక్షా సమావేశం అమలాపురం ఆర్డీవో అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో ఉత్సవ ఏర్పాట్లుపై గురువారం సమీక్షిం చారు. ఈ సందర్భంగా శాసనసభ్యులుమాట్లాడుతూ ఫిబ్రవరి 4 నుంచి 13 వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ ఉత్సవాలను విజయ వంతం గ నిర్వహించాలన్నారు .ఉత్సవాల ఏర్పాట్లలో ఈ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ తమ విధులు నిర్వహిస్తూ ప్రతీ భక్తునికి స్వామివారి కల్యాణం తిలకించడంతో పాటుగా స్వామి వారిని దర్శించుకుని సురక్షి తంగా ఆధ్యాత్మిక భావం తో వారి స్వగృహాలకు వెళ్లే విధంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఫిబ్రవరి 7 న కల్యాణం, ఫిబ్రవరి 8న రథోత్సవం, ఫిబ్రవరి 12న చక్రస్నానం (సము ద్ర స్నానం,) ఫిబ్రవరి 13న తెప్పోత్సవం వంటి ప్రధా న ఘట్టాలపై సమీక్షిం చారు. ఆర్డీవో కే మాధవి మాట్లాడుతూ ఉత్సవాల ను ఉత్సాహంగా డ్యూటీ కోసం కాకుండా భక్తి సేవా దృక్పథంతో చేయాలని వివిధ శాఖల అధికారు లకు ఆమె సూచించారు. ఆలయ ప్రాంగణంలో జరిగే కల్యాణం, దర్శనా లకు భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన అంత ర్వేది శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవాలు ఫిబ్రవరి 4 నుంచి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించా లన్నారు. ప్రతి ఏటా మాఘ మాసంశుద్ధ సప్తమి నుంచి బహుళ పాడ్యమి వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, మాఘ శుద్ధ దశమి నాడు స్వామివారి కళ్యాణం, ఏకాదశి నాడు స్వామి వారి రథోత్సవం జరుగు తాయన్నారు.రథోత్సవం సమయంలో పోలీసు బందోబస్తుతో రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు వాహనాలు అడ్డులేకుం డా చూడాలన్నారు. చక్రస్నానం, తెప్పోత్సవా ల నిర్వహణలో మత్స్య శాఖ అధికారులు పటిష్ట మైన ఏర్పాట్లు చేయాల న్నారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విద్యుత్ దీపాలంక రణకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండే లా చర్యలు చేపట్టాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు కొత్తపేట డీఎస్పీ వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య స్వామివారి కల్యాణో త్సవాలను ప్రతిష్టాత్మకం గా నిర్వహించేందుకు సహకారం అందించాలన్నారు .పారిశుధ్య చర్యలతోపాటు, వైద్య శిబి రాలు నిర్వహణ ద్వారా భక్తులకు ఏటు వంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నా రు.బస్సులు, రోడ్లు, వసతి గదులు తదితర అంశాలపై చర్చించారు. చక్రస్నానం వద్ద భక్తుల సౌకర్యార్థం జల్లు స్నాన ఘట్టాన్ని ఏర్పాటు చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో పోలీసు ఉన్నతస్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌పీ గ్యాస్‌తో లబ్ధిదారుల అవస్థలు.. పట్టించుకోని అధికారులు



**మాడుగుల జనవరి 2 నవభూమి** : మండలంలోని సింహాద్రి సాయి దుర్గ హెచ్ పీ గ్యాస్ తో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. గ్రామాల లోకి గ్యాస్ బండ్ల వ్యాను సకాలంలో రాకపోవడం , వచ్చినా లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో గ్యాస్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం భారత్ గ్యాస్ ను ప్రతి ఇంటికి డెలివరీ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ అది ఆచరణలో అమలు కావడం లేదు. అధికారులు , గ్యాస్ డీలర్లు అందించే తాయిలాలకు ఆశపడి భారత్ గ్యాస్ లబ్ధిదారు లను గాలికి వదిలేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి హెచ్. పీ గ్యాస్ ను వినియోగదారుల కు గ్యాస్ సిలిండర్లు సక్రమంగా పంపిణీ జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏడాదికి నాలుగు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసినప్పటికీ అది గ్యాస్ డీలర్ల నిర్లక్ష్యం వలన అందుబాటులోకి రావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 7 నెల్లలో దాదాపు రూ.60 లక్షల సీఎంఆర్‌ఎఫ్ నిధులు వచ్చాయి

### అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### తాజాగా 6 మందికి 5,67,094 రూపాయల చెక్కులు పంపిణీ

**అనంతపురం జనవరి 2 నవభూమి** 7 నెలల్లోనే ఒక్క సీఎంఆర్ఆఫ్ కింద మాత్రమే దాదాపు 60 లక్షల రూపాయలు కష్టాల్లో ఉన్నవారికి అందించామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం 6మంది బాధిత లబ్ధిదారులకు 5 లక్షల 67 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. చెక్కులు అందుకున్నవారు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించకుండా ప్రైవేట్ ఆస్పత్రిల్లో ఖరీదైన చికిత్సలు పొందిన వారు.. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తులు చేసుకుంటున్నారని... వారికి 60 నుంచి 70% తక్కువ కాకుండా డబ్బు వచ్చేలా చూస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో అనంతపురం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపెట్టవేస్తున్నారన్నారు. అడిగిన వెంటనే గొప్ప హృదయంతో స్పందిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మహిళా నాయకురాలు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్నలో కత్తెర పురుగుపట్ల అప్రమత్తంగా ఉండాలి



**అద్దంకి, జనవరి 2 (నవభూమి)** అద్దంకి మండలంలోని కలవకూరు, సింగరకొండ పాలెం గ్రామాలలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్ పాల్గొని మాట్లాడారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు రైతులు నోవా లురాన్, ఏమోమెట్టిన్ బెంజోయేట్ పిచికారి చేయాలని అన్నారు. ఏవో వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి దీప్తి, ఏఈఓ కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సాయిబాబు, మస్తాన్ రావు, స్వాములు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం పోలీసు స్టేషన్ ఏస్.ఐ రాజేష్ ఆధ్వర్యంలో మండలములోని ఆటో డ్రైవర్ లకు మీటింగ్ పెట్టి వారికి ట్రాఫిక్ నిబంధలపై పై అవగాహన కలిగించడం జరిగింది అలాగే మండలంలో 17 పంచాయతీలు కోడిపందాలు, పేకాట గత శిబిరాలు పరిశీలించారు పంచాయతీల్లో తిరిగి ఎక్కడి ఎక్కడకు ట్రాఫిక్ ఇబ్బందు ఉండకూడదని వివిధ షాపు యజమానులకు చూసిన ఇచ్చారు సహకరించాలని సూచనలు ఇచ్చారు గత సంక్రాంత్రి దృష్టి పెట్టుకుని ట్రాఫిక్ సమస్య దృష్టి తీసుకుంటామని పేకాట రాయుళ్లు. కోడిపందాలు వ్యక్తులను పెట్టే వ్యక్తులను. ప్రోత్సహించే ఆయా స్థలలో ఉన్న రైతులను ఇచ్చిన వారిపై కూడా చర్య తీసుకుని కేసు నమోదు చేస్తామని తీసుకుంటామని ఎవర్ని ఊపించే ప్రసిద్ధి లేదని ఎస్సై రాజేష్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు

## మాజీ సైనికుడు జోషిబాబుకు నివాళులు అర్పించిన తాండ్ర సాంబశివరావు

**బాపట్ల – నవభుమి :** మాజీ సైనికుడు జోషి బాబు అకాల మరణం అందరిని కలచివేసింది అని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.మాజీ సైనిక సంక్షేమ సంఘం తరుపున సభ్యులుతో కలిపి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్పునిచ్చారు.బాపట్ల మండలం కొండుబోట్లపాలెం గ్రామంలో ఆకాల మరణం చెందిన మాజీ సైనికుడు జాలాది జోషి బాబు పార్థివదేహంపై మువ్వన్నెల జెండా కప్పి,పూల మాలలుతో ఘన నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషరెడ్డి,ట్రెజరర్ పువ్వాడ యల్లమంద,సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు,ఏమినేని చిన తిరుపతిరావు,అబ్దుల్ రజాక్,కృష్ణా రావు, బక్కా రామకృష్ణా రెడ్డి,డి.వెంకటేశ్వర్లు,బాలా వెంకట కృష్ణా రెడ్డి,కే.ఆంజనేయులు,షేక్ నిజాముద్దీన్,పీటా సారథి,బొలగాని శ్రీనివాసరావు,ధర్మా రెడ్డి,ఉమ్మారెడ్డి కృష్ణా మొదలగు మాజీ సైనికులు,గ్రామ పెద్దలు,జాలాది శ్రీనివాసరావు,మార్పు అనంద్,యారం ఆనందరావు సహా గ్రామస్తులు ఉన్నారు.



## గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి

### ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



**బాపట్ల – నవభుమి :** గ్రామస్తులు,పంచాయతీ సిబ్బంది పరస్పరం సహకరించుకుంటేనే గ్రామాలు అభివృద్ధిలో రాణిస్తాయాని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. మండలంలోని నల్లమోతువారిపాలెంలో జరిగిన గ్రామ సభలో ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు పంచాయతీ అధికారులు అదేవిధంగా అధికారులకు గ్రామస్తులు పరస్పరం సహకరించు కుంటే గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చున్నారు.గ్రామంలో అద్భుతమైన సచివాలయం వ్యవస్థ ఉంది కనుక సేవలన్నీ మన గ్రామ ముంగిట్లోనే అందజేస్తారని,సచివాలయం సిబ్బందికి కూడా సహకరిస్తూ గ్రామాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పంచాయతీలో పని చేస్తున్న సచివాలయం సిబ్బంది పని తీరు అద్భుతంగా ఉంది అని గ్రామస్తులు తెలియ జేయటంతో సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్త పరచి వారికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.సచివాలయ సిబ్బందికి గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు,టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న,పంచాయతీ వార్డు మెంబర్ తాండ్ర పద్మావతి,బిసాబత్తుని నాగంజనేయులు గ్రామస్తులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్ గవర్నర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



**బాపట్ల – నవభుమి :** బీహార్ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆరిఫ్ మహమ్మద్ ఖాన్‌ను భారతీయ జనతా పార్టీ నేత,ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గురువారం కలిసి అభినందనలు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా కేరళ రాష్ట్ర గవర్నర్‌గా ఉన్న ఆరీఫ్ మహమ్మద్ ఖాన్‌ను కేంద్ర ప్రభుత్వం నూతనంగా బీహార్ గవర్నర్‌గా నియమించింది.గవర్నర్ ప్రమాణస్వీకారానికి మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌కు ప్రత్యేక ఆహ్వానం రావడంతో బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో బీహార్ రాజభవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకారానికి అన్నం సతీష్ హాజరై గవర్నర్‌కు అభినందనలు తెలియజేశారు.

## నెల్లూరు నగరంలో శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ ప్రారంభం

**నెల్లూరు,జనవరి 2,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని ఎనెల్ హాస్పిటల్ దగ్గర నూతన శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ రుప్ కుమార్ యాదవ్ లు పాల్గొని.. శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ అధినేతలు మాల కొండయ్య, కోటపాటి రసూల్,మధు, బంధుమిత్రులతో కలిసి శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ అధినేత మధు మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఎస్ ఎస్ ఆర్ రెసిడెన్స్,రాజేష్ ఇంటర్నేషనల్,శ్రీ కన్య 1 రెసిడెన్స్,శ్రీ కన్య 2 రెసిడెన్స్ లు మొత్తం నాలుగు రెసిడెన్స్ బ్రాంచ్ లు ఉన్నాయని.. ఆదరిస్తున్న కస్టమర్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నెల్లూరు నగరంలోని ఎనెల్ హాస్పిటల్ దగ్గర నూతన శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ 5 బ్రాంచ్ ని ప్రారంభించామని.. సరసమైన ధరలకే ఏసీ,నాన్ ఏసి డీలక్స్ రూమ్ అందుబాటులో ఉన్నాయని.. ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ కన్య ఇన్ రెసిడెన్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# హైందవ శంఖారావం సభలో లక్షలాదిమంది హిందువులు పాల్గొని.. జయప్రదం చేయాలి

## బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు,జనవరి 2,(నవభూమి)::** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దేవాలయాలపై రాజకీయ పెత్తందాల నుంచి విముక్తి పొందేందుకు,స్వయం ప్రతిపత్తి సాధన కోసం విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యంలో జనవరి ఐదవ తేదీ న విజయవాడ,కృష్ణాజిల్లా ,గన్నవరం మండలం,కేసరపల్లె వద్ద,హైందవ శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభ జరుగుతుందని.. హైందవ శంఖారావం సభకు లక్షలాది హిందువులు తరలివచ్చి.. హిందూ ధర్మ పరిరక్షణకు మద్దతు తెలపాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.దేవాలయాల్లో రాజకీయ జోక్యాలు మితిమీరిపోతున్నాయని,హిందూ సమాజానికి దేవాలయాలను స్వయంగా నిర్వహించగల సామర్థ్యం ఉందని తెలిపారు. దేవాలయాలు రాజకీయ నిరుద్యోగుల కోసం కాక, హిందూ ధర్మ పరిరక్షణకు నిలయాలుగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రస్తుత కాలంలో దేవాలయాల రక్షణ ఇబ్బందికరంగా మారిందని, హిందువుల అనైక్యత,ఉదాసీనత వల్ల కొందరు ఇతర మతాల వ్యక్తులు హిందుత్వంపై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలపై ప్రభుత్వ ఆధిపత్యం వల్ల,అలాగే ఆలయాల్లో ఇతర మతాలకు చెందిన వ్యక్తులు పనిచేయడం వల్ల ఆలయాల గౌరవానికి నష్టం కలుగుతోందని తెలిపారు.జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం సభకు గ్రామ గ్రామం నుంచి హిందువులు లక్షలాదిమంది తరలివచ్చి.. హైందవ శంఖారావం సభను జయప్రదం చేయాలని కోరారు.

# నెల్లూరు జిల్లాకే “నెల్లూరు క్లబ్” గర్వకారణం

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

## నెల్లూరు క్లబ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే

**నెల్లూరు,జనవరి 2,(నవభూమి)** నెల్లూరు జిల్లాకే నెల్లూరు క్లబ్ గర్వకారణంగా నిలిచిపోతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు క్లబ్ ముఖద్వారం,అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ రూమ్ లతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు క్లబ్ అతి పురాతనమైనదన్నారు.క్లబ్ అంచలంచెలుగా ఎదిగి నేడు పెద్ద ఎత్తున అభివృద్ధికి ఇక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు.ఎంతో చురుగ్గా కృష్ణ కమిటీ సభ్యులందరూ నెల్లూరు క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు క్లబ్ అధ్యక్షుడు కొండేటి శివారెడ్డి, కార్యదర్శి పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు వీరేపల్లి అశోక్,కోశాధికారి శ్రీహరి,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# హైందవ శంఖారావానికి తరలిరండి



**దెందులూరు** దేవాలయాల రక్షణ కోసం ఈనెల ఐదున గన్నవరం విమానాశ్రయం దగ్గర లైలా గ్రీన్ మేడోస్ లో జరిగే హైందవ శంఖారావానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని దేవాలయాల పరిరక్షణ సేవా సంఘం సభ్యులు పెనుమాక వాసు కోరారు. గురువారం దెందులూరులో ఆయన మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ రామదండు తో పాటు హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న సంస్థల సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. భావితరాలు మార్గదర్శకంగా స్ఫూర్తిదాయకంగా జీవించేందుకు విశ్వహిందూ పరిషత్ రామదండు ఇతర సంస్థలు చేస్తున్న సేవల దృష్టిలో పెట్టుకొని దేవాలయాల పరిరక్షణ కోసం హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని వాసు కోరారు.

# అంగన్వాడి పోషక వాటిక గార్డెను పరిశీలించిన జిల్లా పిడి శారద, సిడిపిఓ విజయలక్ష్మి. సూపర్వైజర్ చిట్టెమ్మ



**దెందులూరు జనవరి 2 నవభూమి** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి భరోసా కు ప్రభుత్వం సంబంధిత గ్రామాల్లో ఎంపిక కాబడిన అంగన్వాడీ కేంద్రాల పరిధిలో చిన్నారి పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించేందుకు ఆ అంగన్వాడి కేంద్రాలకు మంజూరైన నగదుతో పోషన్ వాటిక అభివృద్ధిపరిచే కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్లు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని ఎంపిక కాబడిన అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని టీచర్లు నిర్వహిస్తున్న పోషన్ వాటికను జిల్లా పిడి శారద పెదపాడు అంగన్వాడి ప్రాజెక్ట్ సిడిపిఓ విజయలక్ష్మి. దెందులూరు సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ లతో కలిసి అంగన్వాడీ టీచర్ల నిర్వహిస్తున్న వాటికను వారు పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డెన్ లో ఆకుకూరలను కూరగాయలను పెంచడం వలన ప్రతి ఒక్క అంగన్వాడీ కి వచ్చే పిల్లల చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అంగనవాడి టీచర్లకు జిల్లా పీడీ శారద.సిడిపిఓ విజయలక్ష్మి. సూపర్వైజర్ చిట్టమ్మ సూచించారు. గర్భిణీలు బాలింతలు. చిన్నారుల తల్లిదండ్రుల కు గార్డెన్లో పెంచిన ఆకుకూరలను చిన్నారుల తల్లిదండ్రులకు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ టీచర్ రంగమ్మ. లక్ష్మి. సుజాత. అంగన్వాడి సిబ్బంది ఉన్నారు

# కలెక్టర్, ఎస్పీలనును కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం జనవరి 02 నవభూమి** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను కలిసి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కూడా ఎంపీకి తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎంపీ తెలియజేయగా, జిల్లా ఎస్పీ కూడా ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మేకల నరేంద్రరెడ్డి





**నెల్లూరు,జనవరి 2,(నవభూమి)::** వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని కిలారి తిరుపతిరెడ్డి నాయుడు కళ్యాణ మండపంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా మేకల నరేంద్ర రెడ్డి, అధ్యక్షులుగా చింతల అమరేంద్ర రెడ్డి,కార్యదర్శిగా పొన్నం రవిచంద్ర,కోశాధికారిగా జీకే గోపీనాథ్ లు నియమితులయ్యారు.వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా మేకల నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఏసి సుబ్బారెడ్డి స్టేడియం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అలాగే అసోసియేషన్ తరఫున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ వివేకానంద వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,పలు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నసీర్ ఉన్నత పదవులు పొందాలి

## రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దిన్

**గుంటూరు, జనవరి 2 (నవభూమి)** ఎమ్మెల్యే నసీర్ ఉన్నత పదవులు పొందాలని భవిష్యత్తులో అమాత్తునిగా ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దిన్ అన్నారు. గురువారం ఉదయం ఆయన స్థానిక ఎమ్మెల్యే నసీర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహమ్మద్ ఖలీలుద్దిన్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా విజయం సాధించిన అతి కొద్ది కాలంలోనే మహమ్మద్ నసిర్ ప్రజల ఆదరణను చొరగో న్నారని అన్నారు. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టడానికి ఎమ్మెల్యే నసీర్ చేస్తున్న కృషి జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే శివారు ప్రాంతాల్లో సైతం రోడ్లు విద్యుత్తు వంటి మౌలిక వసతులను కల్పించిన ఘనత ఎమ్మెల్యే నసీర్ కే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సంప్రదాయ చౌక మరియు నవాబ్ టోపీని ధరింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఎం నిజాముద్దీన్, మాజీ కార్పొరేటర్ షేక్ బాషిద్, తెలుగుదేశం జిల్లా నాయకులు ఎస్ఎస్ పీ జాదా పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో అభివృద్ధి

## జనసేన మండల అధ్యక్షులు గొర్రుపోటు రామూర్తి నాయుడు



**మాడుగుల జనవరి 2 నవభూమి** రాష్ట డిప్యూటి సీఎం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందుతున్నాయని దేవరాపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రుపోటు రామూర్తి నాయుడు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగి ఆరు నెలల కాలంలోనే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రెండో స్థానం రావడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం లో డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్నారని. కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకొని సమస్యల పరిస్కరిస్తున్నా రని తెలిపారు. రాష్ట రాజకీయాల్లో సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న పవన్ కళ్యాణ్ కు అన్ని వర్గాల ప్రజల నుండి ఆదరణ లభిస్తుందని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి వివిధ పార్టీల నాయకులు జనసేన పార్టీ లోకి చేరుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జనసేన బలమైన పార్టీగా తయారు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ప్రభావం మరింత వుంటుందని రామూర్తి నాయుడు తెలిపారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**అద్దంకి, జనవరి 2 (నవభూమి)** అద్దంకి మండలం గోపాలపురం వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒంగోలు నుండి ద్విచక్ర వాహనంపై పుల్లలచెరువు వెళుతున్న వ్యక్తి గోపాలపురం స్పీడ్ బ్రేకర్ వద్దకు వచ్చేసరికి బైక్ అదుపు తప్పడంతో కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడు పుల్లలచెరువుకు చెందిన పటాన్ నాయక్ గా స్థానికుల గుర్తించారు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అతని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పాల ట్యాంకర్ ఢీకొని వ్యక్తి మృతి

**సంతమాగులూరు, జనవరి 2 (నవభూమి)** సంతమాగులూరు మండలం పాత మాగులూరు వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నరసరావుపేటకు చెందిన శివ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వ్యాపార పనుల నిమిత్తం వినుకొండ వెళ్లి తిరిగి వస్తుండగా పాతమాగులూరు వద్దకు రాగానే ముందు వెళ్తున్న పాల ట్యాంకర్ ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.



## భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి




## ఆర్డీఓ నాగ సంతోష్ అనూష

**నెల్లూరు,జనవరి 2,(నవభూమి):**:నెల్లూరు జిల్లా ప్రజల ఆరాధ్య దైవం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే వేలాది ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష కోరారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా రంగనాయకులపేటలో కొలువై ఉన్న శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు గురించి దేవాలయ ఆవరణలో గురువారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) సందర్భంగా వేలాదిగా విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉత్తర ద్వార దర్శన ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులకు సూచించారు. దేవాలయ ఆవరణను అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించవలసిందిగా, దేవాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచవలసిందిగాను, అలాగే క్యూ లైన్ లో ఉన్న భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించవలసిందిగా మున్సిపల్ అధికారులను కోరారు. అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దేవాలయం ఎదురు రోడ్డులో వాహనాల నియంత్రణకు, అలాగే క్రౌడ్ మేనేజ్మెంట్ కు తగినంత పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు. క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ఇతర సేవలకు అవకాశముంటే మహిళా పోలీసులను నియమించి, భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సిందిగా కోరారు. దైవదర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతృప్తికర సేవలు అందించాలన్నారు. అలాగే వయోవృద్ధులు, చంటి పిల్లలు తదితరులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీనివాసులు, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి, పోలీస్ సీఐ అన్వర్, స్థానిక నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మోద కొండమ్మ అమ్మవారికి పావు కేజీ వెండిని విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల జనవరి 2 నవభూమి:** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు పావు కేజీ వెండి నీ విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన మర్లోతి గంగతల్లి కుమారుడు భాస్కర్ రావు దుర్గా దంపతులు అమ్మవారికి పావు కేజీ వెండి నీ విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి గురువారం అందజేశారు. వారిని ఆలయ కమిటీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు , గంగిరెడ్ల లింగన్న , పడాల చిట్టి బాబు , జొన్నపిల్లి నాగరాజు , కలిమి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగంతో బాలుడిని ఢీ కొట్టిన కారు

**సంతమాగులూరు, జనవరి 2 (నవభూమి)** సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాఠశాల ముగించుకొని ఇంటికి వెళుతున్న బాలు అనే విద్యార్థి డివైడర్ దటుతున్న క్రమంలో కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని బాలుడిని నరసరావుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.



# పెన్షన్ తనిఖీ ప్రక్రియ ముమ్మరంగా చేపట్టాలి

## కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జనవరి 2.(నవభూమి ప్రతినిధి)** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా వికలాంగులైన లబ్ధిదారులకు మంజూరయ్యే పెన్షన్ ల తనిఖీ ప్రక్రియను నూటికి నూరు శాతం ముమ్మరంగా అధికారులు చేపట్టాలని కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబుగురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టర్ అమలాపురం లోని కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. అనంతరం పెన్షన్ల వెరిఫికేషన్ లపై.. జిల్లాలో ని అధికారులకు సూచనలు చేశారు.

# దొంగనోట్ల ముఠా అరెస్టు

**ఏలూరు (నవభూమి)** అసలు నోట్లకు దొంగ నోట్లు అధిక మొత్తంలో ఇస్తామని మోసగిస్తున్న ఒక ముఠాను ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో భీమ డోలు సీఐ యుజె విల్సన్, ద్వారకాతిరుమల ఎస్ఐ పి.సుధీర్ వారి సిబ్బంది కలిసి ముఠా లోని ముగ్గురిని అరెస్టు చేశారు. ప్రధాన నింది తుడు పరీరాలో ఉన్నాడు. జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ కేసు వివరాలను వెల్లడించారు. ద్వారకాతిరు మలలో ఒక వ్యక్తివద్ద నుంచి రెండున్నర లక్షల అసలు నోట్లను తీసుకుని 15 లక్షల దొంగ నోట్లను ఒక ముఠా మార్చుకుంటుందని సమా చారం అందడంతో పోలీసులు దాడి చేశారు. ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం గ్రామా నికి చెందిన కోడూరి రవితేజ (28) ప్రస్తుతం జంగారెడ్డి గూడెంలో ఉంటూ దొంగ నోట్ల మార్పి డి ముఠాను తయారు చేశాడు.